# మీరే నా బలం.. నా బలగం



సమావేశంలో పాల్గొన్న కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్, యూనికాన్ ఆర్గానిక్ లిమిటెడ్ సభ్యులు

- సంఘాలు సంఘటితంగా పని చేయాలి
- బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించడం సంతోషకరం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బాలసముద్రంలో కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, యూనికాన్ ఆర్గానిక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమావేశం

హనుమకొండ, నవంబర్ 5 : ప్రజా సమస్యలు పట్టని వారు, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాని వ్యక్తులు ఎన్నికలు రాగానే నాపై యుద్ధం చేసేందుకు వస్తున్నారని, మీరే నా బలం... నా బలగం.. మీరు నా వెంట ఉన్నంత వరకు మీ ఆశీర్వాదం ఉన్నంతవరకు సేవ చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, యూనికాన్ ఆర్గానిక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆత్మీయులను చూస్తే ధైర్యం వస్తుందన్నారు. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటానని అన్నారు. ఐదేళ్లు కనబడని వ్యక్తులు ఐదు నెలల ముందు మాత్రం ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల సమస్యలపై వారికి అవగాహన లేదని, వారి పార్టీలోనే వర్గ పోరు ఉందన్నారు. సంఘాలు అన్ని సంఘటితంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక మందికి పదవులు ఇచ్చారని, తనకు కూడా చీఫ్ విప్ పదవి ఇస్తే ఆ హోదాను స్వార్థం కోసం వాడుకోకుండా ప్రజల మధ్యలోనే ఉన్నానని పేర్కొన్నారు. 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజలంతా అండగా ఉన్నారన్నారు. సంఘాల సంఘటితంగా సంపూర్ణ మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. కొంతమంది నాయకులు అభివృద్ధిపై అవగాహన లేకుండా, నియోజకవర్గం గురించి తెలియని వారు కూడా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వమర్శించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రూ. 5 వేల కోట్లతో అనేక అభివృద్ధి, సంక్షేమ పనులను ఈ నియోజకవర్గంలో చేశానని తెలిపారు. ఒక్కో సంఘానికి ఒక్కో సమస్య ఉంటుందని, ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగర సుందరీకరణ, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. మెడికల్ షాపుల యజమానులు, అందులో పని చేసే కార్మికులకు సహాయ సహకారాలు అందించానన్నారు. అంతేకాకుండా చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, హనుమకొండ డ్రగ్గిస్ట్స్, కెమిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మధుకర్‌రావు, కోశాధికారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు శివాజీ, యూనికాన్ ఆర్గానిక్ లిమిటెడ్ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రామచందర్, నాయకులు బాలరాజు, నబీ, నాగేశ్వరరావు, ప్రభాకర్‌రావు, రమేశ్, దేవ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచిన సీఎం కేసీఆర్

- దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో ఆసరా పింఛన్లు
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కే వాసుదేవారెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులను నాటి పాలకులు విస్మరిస్తే పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వారికి భరోసా అందించి ఆసరా పింఛన్లను రూ.4016కు పెంచారని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమావేశానికి వడగం అంజేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించారని తెలిపారు. సమైక్య పాలనలో దివ్యాంగులకు పెన్షన్‌గా రూ. 500 ఇస్తే, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రూ.వెయ్యి నుంచి రూ.4016కు పెంచారని గుర్తు శ్రీహరి చేశారు. దీనిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.

**ఉగాది నుంచి దివ్యాంగులకు రూ. 5016 పెన్షన్**

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే వచ్చే ఉగాది నుంచి దివ్యాంగుల పింఛన్‌ను రూ. 5016 పెంచేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటారని, ఇందుకనుగుణంగా ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో రూ.1100, రాజస్థాన్‌లో రూ.1500 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో రూ. 1000 మాత్రమే ఇస్తున్నారని వివరించారు. ఎన్నికలు రావడంతో ప్రజలకు మాయమాటలు చెప్పేందుకు కాంగ్రెస్, బీజేపీ నేతలు ప్రచారానికి వస్తున్నందున వారిని నిలదీయడంతోపాటు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలో కోటి రూపాయలతో దివ్యాంగులకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.

**కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి : వాసుదేవారెడ్డి**

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి అన్నారు. ఎన్నికలు రావడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 5,763 మంది దివ్యాంగులున్నారని, మీరంతా కుటుంబ సభ్యులు, బంధువులతో కడియం శ్రీహరికి 20 వేల ఓట్లు పడేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, సర్పంచ్ గాదెపాక అనితా సుధాకర్ బాబు, దివ్యాంగుల సంఘం నాయకులు ఎండీ మున్నా, దామెర రమేశ్, దీకొండ నరేశ్, వీ యాదగిరి, గంటా లక్ష్మి, ఎస్ సమ్మయ్య, బీ కుమారస్వామి, డీ మంగ, కే లక్ష్మణ్, ఎం వీరస్వామి, ఆర్ సత్యనారాయణ, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, సభ్యులు ఇల్లందుల విజయ్, సంపత్ రాజు, జీడి ప్రసాద్, యాట అశోక్ పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో ఆనందంగా ప్రజలు

- అన్నివర్గాల ఆశీర్వాదంతో భారీ మెజార్టీ ఖాయం
- టెక్స్‌టైల్ పార్క్‌లో మహిళలకు ఉద్యోగాలు
- అర్హులైన వారికి ఇండ్ల మంజూరు
- ప్రతి ఇంటికీ సన్న బియ్యం అందిస్తాం
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- దామెర, ఆత్మకూరు మండలాల్లో విస్తృత ప్రచారం
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



దామెర : ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు



దామెర : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

దామెర/ఆత్మకూరు, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, వారి ఆశీర్వాదంతో భారీ మెజార్టీ సాధించి పరకాల నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం దామెర మండలంలోని కోగిల్వాయి, వెంకటాపురం, సింగరాజుపల్లి, ల్యాదెళ్ల గ్రామాల్లో, రాత్రి ఆత్మకూరు మండలం కటాక్షపురం, హౌసుబుజుర్గు, నీరుకుళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చల్లాకు మంగళ హారతులు, బతుకమ్మలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. రేవూరి ప్రకాశ్‌రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని వదిలి స్వార్థం కోసమే పరకాల నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నాడని ఆరోపించారు. ఏనాడైనా నియోజకవర్గ ప్రజలను పట్టించుకున్నాడా? అని ప్రశ్నించారు. కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశానన్నారు. ప్రజలు బ్యాంక్ అకౌంట్ తీసుకుంటే రూ.15లక్షలు ఇస్తామన్న ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు ఇప్పటి వరకు ఒక్క పైసా ఇవ్వలేదని చెప్పారు. సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి బీడు భూములను సాగులోకి తెచ్చారని తెలిపారు. ప్రజల ఆశీస్సులు ఉన్నాయని, భారీ మెజార్టీతో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. సౌభాగ్య లక్ష్మి కింద అర్హులైన ప్రతి మహిళకు రూ.3వేలు, ఇండ్లను మంజూరు చేస్తామని, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. బీజేపి అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్ ఏనాడూ ప్రజల సంక్షేమాన్ని కోరుకోలేదని ఆరోపించారు. పదేండ్లకు ముందు ఆత్మకూరు మండలం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో గమనించాలన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థితిలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులకు అందుతున్నాయన్నారు. మళ్లీ కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అలాగే దామెర మండలం పులుకుర్తికి చెందిన 79వ బూత్ బీజేపీ అధ్యక్షుడు తోట రాజు, ప్రచార కార్యదర్శి పెంచాల సంతోష్, పెంచాల భరత్, రామనాథం, పెంచాల సతీశ్, పెంచాల మణిదీప్, రామచంద్రం, మాదారపు సాంబయ్య, కనకయ్య బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే ఊరుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్ లకిడె మౌనికాలక్ష్మణ్, వేల్పుల కిరణ్, దామసాని ప్రవీణ్ బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, జడ్పీటీసీ కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, సర్పంచ్‌లు పున్నం రజితాసంపత్, రజిత, కుక్క శ్రావణ్యాఅనిల్, గోగుల సత్యానారాయణరెడ్డి, ఎంపీటీసీలు పోలం కృపాకర్‌రెడ్డి, మౌనికాకిరణ్, మండలాధ్యక్షుడు గండు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, మండల కో ఆప్షన్ సభ్యుడు అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్లు గుండా చంద్రమోహన్, దుబాసి అనిల్, జిల్లా నాయకులు బిల్లా రమణారెడ్డి, సిలివేరు నర్సయ్య, యూత్ మండలాధ్యక్షుడు మెంతుల రాజు, నాయకులు మేకల సంపత్, శివ, తోట బాబు, కునాటి సునీల్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు గొల్కొండ సాంబయ్య, జన్ను విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీలు కమలాకర్, కన్నెబోయిన రమేశ్, కొసనం సత్యానారాయణ, మాదాసు వెంకన్న, ముప్పు రామస్వామి, పుల్యాల రఘుపతిరెడ్డి, ఆత్మకూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్‌లు మచ్చిక యాదగిరి, రబీయాబీ హుస్సేన్, అర్షం బలరామ్, రంపీస మనోహర్, బీఆర్ఎస్ నాయకులు దుంపల్లపల్లి బుచ్చిరెడ్డి, గుండెబోయిన బాలకృష్ణ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వాహనం తనిఖీ

ఆత్మకూరు, నవంబర్ 5 : ఆత్మకూరు మండలం కటాక్షపురం చెక్ పోస్టు వద్ద ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెళ్తున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. కారు లోపల, డిక్కీని పరిశీలించి పంపించారు.